# NFTE - BSNL




(Regd. No.4906)

Andhra pradesh circle branch - Vijayawada -4

## సర్క్యులర్ నెం.3/2022

డియర్ కామ్రేడ్స్,

యూనియన్ జిల్లా కార్యదర్శులు, సర్కిల్ కార్యవర్గ సభ్యులు, క్రియాశీలక కార్యకర్తలు మరియు ఇతర నాయకులు అందరికి **NFTE** సర్కిల్ యూనియన్ సవినయ విజ్ఞప్తి.

రోజు,రోజుకు కరోనా, మరియు ఒమిక్రాన్ వైరస్ కేసులు పెరిగిపోతున్న విషయాన్ని గమనించే ఉంటారు. ఉద్యోగ విధుల నిర్వహణ సమయంలోగాని, యూనియన్ కార్య కలాపాల నిర్వహణ సమయంలోగాని, తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సివుంది. తప్పనిసరిగా మాస్కులు సరైన పద్దతిలో ధరించడం, తరచు చేతులను శుభ్రపరచుకోవటం తప్పనిసరిగా చేయాల్సివుంది. చిన్నపాటి అశ్రద్ధ, అజాగ్రత్త వలన మన యూనియన్ సర్కిల్ అధ్యక్షులును, తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శితోపాటుగా ఇంకా ఇతర ద్వితీయస్థాయి నాయకులను మనంపోగొట్టుకున్నాము. ఇది చాలా విచారించదగినది. పరిస్థితుల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అందరు జాగరూకతతో ఉండాలని, అందరు క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నాము. ఈ తీవ్రత మార్చినెల చివర వరకు ఉండొచ్చునని వార్తలుఅందుతున్నాయి.

జాతీయ కార్యవర్గ సమావేశాలు అస్సాం సర్కిల్‌లోని గౌహతినందు తేది.7-1-2022 నుండి 8-1-2022 వరకు కామ్రేడ్ ఇస్లామ్ అహ్మద్ జాతీయ అధ్యక్షులు వారి అధ్యక్షతన జరిగినవి. మన సర్కిల్ నుండి సర్కిల్ కార్యదర్శికి ముందుగా నిర్ణయించిన కుటుంబ పనులు వలన హాజరు కాలేదు. సర్కిల్ తరపున సర్కిల్ సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎ.నాగేంద్రబాబును ప్రతినిధిగా పంపటం జరిగింది. విశాఖ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి.శ్రీనివాస చక్రవర్తి కూడా హాజరైనారు. జాతీయ కార్యవర్గ సమావేశంలో ఈక్రింది నిర్ణయాలు తీసుకోవటం జరిగింది.

కేంద్రప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ధ్వసంచేస్తూ ప్రైవేటీకరణ దిశగా నేషనల్ అస్సెట్ మానిటైజేషన్ పైపులైన్‌ను పేరుతో చర్యలు ముమ్మరం చేస్తుంది. దానిలో భాగంగా **BSNL** ఆప్టికల్ కేబుల్‌ను, మొబైల్‌సెల్ టవర్లను మానిటైజేషన్ లిస్టులో చేర్చింది. 4జి స్పెక్ట్రమ్ ఇవ్వటంలో విపరీత జాప్యాన్ని ప్రదర్శిస్తూ సంస్థ పురోగతిని అడ్డుకుంటుంది. దీనివలన యువ ఉద్యోగుల ఉద్యోగ భద్రత, భవిష్యత్తు డోలయాన పరిస్థితికి నెట్టబడుతుందనే సందేహంలేదు. ఈ బడ్జెట్ సమావేశాలలో బిల్లును ప్రవేశపెట్టే అంశానికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వరంగ సంస్థలలో కాంట్రాక్టీకరణ, అవుట్‌సోర్సింగు విధానాలను ప్రవేశపెట్టూ దొడ్డిదారిన ప్రైవేటీకరణ చేయచూస్తుంది. ఈ విధానాలను నిరసిస్తూ 2021-22 బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో కేంద్ర కార్మికసంఘాలు దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 23-24 తేదీలలో రెండు రోజుల కార్మిక సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ సమ్మెలో **NFTE** పాల్గొనాలని నిర్ణయించింది. సంస్థలోని మిగతా యూనియన్లు, అసోసియేషన్లతో మాట్లాడిన తరవాత సమ్మె నోటీసును మేనేజ్‌మెంటుకు ఇవ్వాలని నిర్ణయించటం జరిగింది.

సమ్మెలో పాల్గొంటే పోయేది రెండురోజులు వేతనం మాత్రమే కాని సమ్మెలో పాల్గొని ప్రభుత్వానికి నిరసన తెలియచేయకపోతే, భవిష్యత్తులో **BSNL** సంస్థ మనుగడకు ప్రమాదం వచ్చే పరిస్థితి ఉందని గమనించండి.

ఆలిండియా మహాసభలు 2022 ఆగస్టు నెలలోగా జరపబడతాయని, తేదీలు, స్థలం తరువాత నిర్ణయిస్తామని జనరల్ సెక్రటరీ తెలియజేశారు. మహాసభలకు ప్రతినిధులు యూనియన్ నిబంధనావళి ప్రకారంగా 50 మంది సభ్యులకు ఒక ప్రతినిధి లెక్కన హాజరు కావాల్సి వుందని తెలియచేశారు.

కామ్రేడ్ ఓంప్రకాశ్ గుప్తా శతజయంతి వేడుకలు తేది.08-04-2022న ఢిల్లీలో జరపాలని, దానికి అందరు సర్కిల్ కార్యదర్శులు హాజరు కావాలని కోరటం జరిగింది.

LIVE కేడరు పోస్టులను VRS తరువాత 1-1-20 నుండి 31-1-2022 మధ్యలో రిటైర్ అయిన వారి పోస్టులను రద్దుచేయటాన్ని నిరసిస్తూ మరియు క్యాజువల్ TSM మజ్దూర్లను రెగ్యులర్ చేయాలని, కంపాసినేట్ ఉద్యోగాలను అమలు చేయాలని డిమాండు చేస్తూ NFTE దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు జరపాలని నిర్ణయించటం జరిగింది. తేదీలను త్వరలో కేంద్ర యూనియన్ ప్రకటిస్తుంది.

క్యాజువల్ మజ్దూర్ల వేతనాలు ERP ద్వారా మేనేజ్‌మెంటు చెల్లిస్తుంది. లేబరు యాక్టు ననుసరించి వారు కూడా యూనియన్‌లో సభ్యులుగా ఉండవచ్చు. కావున క్యాజువల్ మజ్దూర్లను కూడా NFTE లో సభ్యులుగా చేర్చుకోవాలని నిర్ణయం జరిగింది. ఈ విషయంలో యూనియన్ మేనేజ్‌మెంటుతో చర్చిస్తుందని తెలిపారు.

MAN POWER DISTRIBUTION NORMS... విషయంలో మేనేజ్‌మెంటు వైఖరిని NFTE తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ప్రమోషన్ పరీక్షలు (LICE) త్వరితగతన జరిపే విషయంలో NFTE తీవ్రంగా ప్రయత్నిస్తుందని జనరల్ సెక్రటరీ తెలియచేశారు. సభ్యత్వ రుసుము పెంపుదలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. సర్కిల్ యూనియన్ నూతన కార్యవర్గం ఏర్పడిన తరువాత సర్కిల్ కౌన్సిల్ సభ్యుల నామినేషన్ల విషయంలో అన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని సర్కిల్ యూనియన్ ఒక వినూత్న నిర్ణయం తీసుకుంది. దీని గురించి యూనియన్ నిబంధనావళిలో ఎలాంటి నిబంధనలేదు-పైగా ఇవి కేవలం నామినేటెడ్‌పోస్టులు అంచేత అన్ని జిల్లాలకు CCM లో సభ్యత్వం ఇస్తే బాగుంటుంది అని ఆలోచన చేయటం జరిగింది. సర్కిల్ యూనియన్ ఈ ప్రయత్నాన్ని జిల్లా కార్యదర్శులుఅందరు సానుకూలంగా తీసుకుంటారని ఆశిస్తున్నాము. 2022 సం॥నికి సర్కిల్ కార్యదర్శి, అధ్యక్షులుతోపాటుగా విశాఖ-పశ్చిమగోదావరి-కృష్ణ-అనంతపురం జిల్లాలకు అవకాశం ఇవ్వటం జరిగింది.

**సర్కిల్ కౌన్సిల్ మీటింగుకు అదనపు అంశాలు**

సర్కిల్ కౌన్సిల్ మీటింగుకు అదనపు అంశాలను చేర్చాలని NFTE తరపున సి.సి.యం. సెక్రటరీకి ఈక్రింది అంశాలు ఇవ్వటం జరిగింది. ఛీఫ్ జనరల్ మేనేజరువారు సెలవులోవుండి, 20వ తేదీ తరువాత జాయిన్ అయినాక మీటింగు తేదీలు నిర్ణయం జరుగుతుందని తెలుస్తుంది.

కంపాషినేటి అపాయింట్‌మెంట్స్ కేసుల పరిశీలన, బ్యాంకు తరువాత నియమాకాలపై చర్యలు

ఏ.పి.సర్కిల్ మాన్‌పరర్ రీస్ట్రిక్షరింగ్ ప్రతిపాదనపై రెవ్యూ

అన్ని ఆఫీసులు, ఎక్షేంజీలలో శానిటరీ పనులను మెరుగుపరిచే చర్యలు తీసుకోవాలని సర్కిల్ మేనేజ్‌మెంటును కోరటం.

ఈ మూడు అంశాలు మన యూనియన్ సి.జి.యం. వారికి వ్రాత పూర్వకంగా కూడ మెయిల్ ద్వారా ఉత్తరం వ్రాయటం జరిగింది.

భవదీయులు

**(కర్లపూడి అంజయ్య)**

సర్కిల్ కార్యదర్శి

**NFTE- BSNL-A.P.** సర్కిల్

తేది. 20-01-2022

విజయవాడ